## క్లుప్తంగా

### నేత్రపర్వంగా ఊంజల్ సేవ



ఉయ్యాల సేవలో అమ్మవారు

నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధంలోని ప్రముఖ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం ఊంజల్‌సేవ నేత్రపర్వంగా జరిగింది. సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్యపూజా కైంకర్యాలను నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామికి, 8 గంటలకు శ్రీపద్మావతీ అమ్మవారికి శుక్రవార అభిషేకాలను పూర్తి చేశారు. సాయంత్రం నిత్యకైంకర్యాల అనంతరం అమ్మవారి ఉత్సవర్లను సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. అంతర ప్రాకారంలో ఊరేగింపు అనంతరం అమ్మవారిని ఊంజల్ మండపంలో ఉయలలో కొలువుదీర్చారు. తదుపరి వేదోక్తంగా జరిగిన ఊంజల్ సేవను తిలకించి భక్తులు తరించారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారి నాగరాజు, భద్రతా జమేదార్ రాజశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### మధ్యాహ్న భోజనం తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎంపీడీవో, ఎంఈవో

నగరి : మండలంలోని మీరాసాహెబ్ పాళెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును ఎంపీడీవో లీలామాధవి, ఎంఈవో శ్రీదేవి శుక్రవారం తనిఖీ చేశారు. జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదిలో విద్యార్థుల వర్క్ బుక్ కరెక్షన్‌ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు యాకోబు విద్యార్థుల వర్క్ బుక్ కరెక్షన్ చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మాంగాడు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వర్క్‌బుక్ కరెక్షన్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

### పాడి రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



జగనన్న పాలు వెల్లువ కేంద్రంలో పాలు పోస్తున్న ఎంపీపీ లత

కార్వేటినగరం: పాడి రైతుల ఆర్థికాభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పాలవెల్లువ పథకాన్ని అమలు చేస్తోందని ఎంపీపీ లత అన్నారు. మండల కేంద్రంలోని శివాలయం వీధిలో శుక్రవారం జగనన్న పాలవెల్లువ కేంద్రాన్ని సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ పాడి రైతులు ప్రైవేటు యాజమాన్యం చేతుల్లో మోసపోకుండా జగనన్న పాలవెల్లువ ద్వారా గిట్టుబాటు ధర కల్పిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఉప సర్పంచ్ శేషాద్రి, ఎంపీడీఓ మోహన్‌మురళి, వెటర్నరీ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

### దివ్యాంగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



దివ్యాంగ పిల్లలతో కోఆర్డినేటర్ కల్పన

పుత్తూరు: ప్రభుత్వ భవిత కేంద్రాల్లోని ప్రత్యేక ప్రతిభావంతులపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సమగ్ర శిక్ష సహిత విద్య రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్.కల్పన సూచించారు. శుక్రవారం పుత్తూరు, వడమాలపేట భవిత కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ కేంద్రాల పనితీరుపై అభిప్రాయాలను సేకరించారు. పిల్లలను ప్రతి రోజూ విధిగా పాఠశాలకు పంపితే మనోస్థైర్యం పెరుగుతుందని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, పుత్తూరు, వడమాలపేట ఎంఈఓలు తిరుమలరాజు, బాలసుబ్రమణ్యం, పద్మావతి, తులసీరామ్, ఐఈఆర్‌టీలు సూర్యకుమారి, ఆనంద్ పాల్గొన్నారు.

### నేటి నుంచి కుంభాభిషేకం

వెదురుకుప్పం: మండలంలోని రెడ్డేపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి, నాగాలమ్మ ఆలయంలో శనివారం నుంచి కుంభాభిషేక మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి తెలిపారు. ఆలయం ఆవరణలో నవగ్రహ, నాగాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం వరకు పూజలు ఉంటాయన్నారు.

నగరి : పార్టీ జెండా ఆవిష్కరణలో రామ్‌ప్రసాద్‌రెడ్డి, నాయకులు



పుత్తూరు: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ హరి



# అభివృద్ధి, సంక్షేమమే జగనన్న ధ్యేయం

నగరి : రాష్ట్రంలో నవరత్నాల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కావాల్సిన అవసరం ఉందని మంత్రి ఆర్కేరోజా సోదరుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధి 9వ వార్డు నెత్తం కండ్రిగలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. గత చంద్రబాబు ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల తేడాను గుర్తించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. 9వ వార్డు సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు డీబీటీ–నాన్ డీబీటీ, అభివృద్ధి పనులకు రూ.20 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. పథకాల లబ్ధి వివరాల బోర్డును సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. మా నమ్మకం నువ్వే జగనన్న బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఓ.ధనపాల్ రెడ్డి, కౌన్సిలర్లు దేవరాజులు, భారతి, రమేష్ రెడ్డి, వైస్ చైర్మన్ బాలన్, ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కృష్ణమూర్తి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బీఆర్వీ అయ్యప్పన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**సంతోషం శాశ్వతం కావాలంటే..**

పుత్తూరు:' వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిముఖ్యమంత్రిగా సంతకం చేసిన క్షణం నుంచి రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు. ఈ సంతోషం శాశ్వతం కావాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలి' అని మున్సిపల్ చైర్మన్ ఏ.హరి అన్నారు. శుక్రవారం పుత్తూరు మున్సిపాలిటీ 23వ వార్డు లక్ష్మీనగర్ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ ఆవరణలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనపై ప్రజాతీర్పు కోరారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. రాష్ట్రానికి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని, అందుకు జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ పెన్షన్ కానుక, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేదోడు, వైఎస్సార్ బీమా, సున్నా వడ్డీ వంటి పలు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మున్సిపల్ టీపీఓ మూర్తి, మేనేజర్ పెంచలయ్య, ఏఈ కార్తికేయన్, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, ఎంఎల్‌ఓ దిలీప్, కౌన్సిలర్లు ఏకాంబరం, బాలాజీ, షకీలా, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి, మనోహర్‌రెడ్డి, మునిరత్నం, హేమంత్, రవి, చిట్టినాయుడు తదితరులు పాల్గొన్నారు.





కార్వేటినగరం: పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, జీడీనెల్లూరు: ప్రజాభిప్రాయ సేకరణ

**జగనన్న పాలనలోనే రాష్ట్రం సుభిక్షం**

పెనుమూరు(కార్వేటినగరం): జగనన్న పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని మండల పార్టీ కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని సామిరెడ్డిపల్లి సచివాలయం ఆవరణలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని సర్పంచ్ మురళీరెడ్డి, ఎంపీటీసీ జమున ఆధ్వర్యంలో ప్రారంభించారు. కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్ కావాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు ఇంకా కొనసాగాలంటే మన రాష్ట్రానికి మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అనంతరం సచివాలయ ఆవరణలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.

పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, మండల మహిళా అధ్యక్షురాలు మీనా, ఎస్సీ అధ్యక్షుడు దాము, యువత అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి, యతీశ్వర్‌నాయుడు, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

**సీఎం జగన్ పేదల పక్షపాతి**

కార్వేటినగరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. మండల పరిధిలోని కొటార్వేడు సచివాలయంలో సర్పంచ్ శీలారాణి, ఎంపీటీసీ విమల ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల బోర్డును వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, వెంకటేష్, మాజీ సర్పంచ్ విజయులురెడ్డి, కందయ్య, విజయ్, చందురాజు, ఎంపీడీవో మోహన్‌మురళీ, ఈవోపీఆర్డీ లక్ష్మీపతి, కార్యదర్శి వాణి పాల్గొన్నారు.

**కలిజవేడు సచివాలయంలో..**

గంగాధర నెల్లూరు: కలిజవేడు సచివాలయంలో జిల్లా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కలిజవేడు సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో సుధాకర్ సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. పార్టీ జెండా ఎగుర వేశారు. సర్పంచ్ లీలావతి, ఈవోపీఆర్డీ రాఘవేంద్ర రాజు, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, పట్టాభి రెడ్డి పాల్గొన్నారు.

**దేవరగుడిపల్లెలో..**

వెదురుకుప్పం: మండలంలోని దేవరగుడిపల్లెలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి ప్రారంభించారు. సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పథకాలను వివరించారు. ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్‌కుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, సర్పంచ్‌లు ఆశీర్వాదం, చొక్కా గోవిందయ్య, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, నాయకులు భాస్కర్‌రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.









వెదురుకుప్పం: దేవరగుడిపల్లెలో జెండా ఆవిష్కరణ, పెనుమూరు: బోర్డును ఆవిష్కరిస్తున్న విజయకుమార్‌రెడ్డి, పెనుమూరు : పార్టీ జెండా ఆవిష్కరణ, కార్వేటినగరం: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

### సుదర్శనరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



నివాళులర్పిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: వైఎస్సార్‌సీపీ నారాయణవనం మండల సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సుదర్శనరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణవనంలోని ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా సుదర్శనరెడ్డి సేవలు మరువలేనివన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

### సంక్షేమ పథకాల్లో అలసత్వం వద్దు



అన్నప్రాసన చేస్తున్న ఎంపీపీ లత

కార్వేటినగరం: బాలింతలు, గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పంపిణీలో అలసత్వం లేకుండా చూడాలని ఎంపీపీ లత అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఎంపీపీ మాట్లాడుతూ మాతాశిశు సంరక్షణకోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాలింతలు, గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని, వాటి పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం సీడీపీవో పద్మసునందన మాట్లాడుతూ టీహెచ్ఆర్ కింద గర్భిణులకు, బాలింతలకు బియ్యం, పప్పు, నూనె, 13 కోడిగుడ్లు అందిస్తున్నామన్నారు. అలాగే 6 నెలల నుంచి మూడేళ్ల పిల్లలకు బాలామృతం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. శివాలయం అంగన్‌వాడీ కేంద్రంలో కొత్తగా చేరిన విద్యార్థిని ఆశీర్వదించారు. చాకలివానిగుంట అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శామిని, ఇందిరా అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### వికసిత్ భారత్ యాత్ర ప్రారంభం



పుత్తూరు: మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రసాద్

గంగాధర నెల్లూరు: మండలంలోని కొట్రకోన గ్రామ పంచాయతీలో సర్పంచ్ సుభాషిణి ఆధ్వర్యంలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ఎంపీడీవో సుధాకర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఆరోగ్యం కోసం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టి ఏడాదికి కేంద్రం రూ.5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీద్వారా రూ.2 లక్షలు వరకు వైద్యం అందిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు తెలియజేయడానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి దుర్గాదేవి మండల వ్యవసాయాధికారి వందన, ఈవోపీఆర్డీ రాఘవేంద్ర రాజు, పంచాయతీ కార్యదర్శి శివయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

పుత్తూరు: కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ప్రసాద్ సూచించారు. శుక్రవారం పుత్తూరు మండలం తడుకు పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్ సమ్మాన్, ఆయుష్మాన్ భారత్, పీఎం ఉజ్వల యోజన వంటి 17 రకాల పథకాలను వివరించారు. సర్పంచ్ వెంకటేష్ చేతుల మీదుగా పిల్లలకు పెన్నులు పంపిణీ చేశారు. రైతులకు డ్రోన్ ద్వారా పంటలకు మందుల పిచికారిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కోదండయ్య, హార్టీకల్చర్ ఆఫీసర్ వెంకట సాజన్య, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఆయూష్ డాక్టర్ సునీత, పీహెచ్‌సీ డాక్టర్ ప్రవీణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం

పుత్తూరు: వడమాలపేట మండలం కల్లూరు దళితవాడలో భూదేవికి చెందిన పూరి గుడిసె శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. గుర్తించిన గ్రామస్తులు మంటలు ఆర్పి ప్రమాద తీవ్రతను తగ్గించారు. ప్రమాదంపై నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తహసీల్దార్ సుబ్రమణ్యం తెలిపారు.

### నేడు ఉపాధి బహిరంగ సభ

నింద్ర: ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అరుణ తెలిపారు. మండలంలో గత ఏడాది ఏప్రెల్ ఒకటి నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు ఉపాధి హామీలో చేపట్టిన వివిధ పనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలించిందని పేర్కొన్నారు.

## జామియా,మక్కా మసీదుల నూతన కమిటీ

నగరి : నగరి పట్టణంలోని జామియా, మక్కా మసీద్‌లకు నూతన కమిటీ ఎంపిక శుక్రవారం జరిగింది. మసీదుల నిర్వహణ నిమిత్తం కమిటీని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్న ముస్లింలు శుక్రవారం జామియా మసీదులోను, మక్కా మసీదులోను సమావేశమయ్యారు. రెండు మసీదులకు కలిపి ఒకే కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోవాలని నిర్ణయించారు. మతపెద్దల సమక్షంలో జమాత్‌లో అందరికీ ఆమోదయోగ్యమైన సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. జమాత్ సభ్యులు ప్రకటించిన మేరకు జామియా, మక్కా మసీదు కమిటీ అధ్యక్షుడిగా ఏఎం హబీబుల్లా, కార్యదర్శిగా వీఏ తమీన్, ఉపాధ్యక్షుడిగా హాజీ ఎస్‌ఈ అబ్దుల్ రెహమాన్, ఉపకార్యదర్శిగా ఎం .అన్వరుద్దీన్, కోశాధికారిగా జి.యూనస్, కార్యనిర్వాహక సభ్యులుగా కేఈ. ఖాజా మొహిద్దీన్, ఎంఎం. నజీర్ అహ్మద్, పీఎం.రఫీ, ఏ.ఖాసిం, ఎం. షాహుల్ హమీద్, ఎం. అమాన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు ఇచ్చిన పదవులను బాధ్యతగా స్వీకరిస్తామన్నారు. మసీదు నిర్వహణ, అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషిచేస్తామన్నారు. అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని తెలిపారు.



జామియా మసీదులో సమావేశమైన ముస్లింలు



మక్కా మసీదు సమావేశంలో పాల్గొన్న ముస్లింలు

# ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యత









నగరి: ర్యాలీలో పాల్గొన్న డిగ్రీ కళాశాల విద్యార్థులు, పాలసముద్రం: ఆరోగ్య సిబ్బంది ర్యాలీ , పుత్తూరు ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్జి జానకి

నగరి : హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాప్తి తగ్గలేదని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని ఏర్పరడచం ప్రతి ఒక్కరి భాధ్యతని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఎయిడ్స్‌డేను పురస్కరించుకుని కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ విభాగాలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించాయి. రెడ్‌రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ స్వాతి, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**అర్బన్ హెల్త్ సెంటర్‌లో ..**

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపకూడదని యూపీహెచ్‌సీ వైద్యాధికారి ఎయిల్‌అరసన్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి పట్టణ పరిధిలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయను మాట్లాడుతూ ఎయిడ్స్ ఒకప్పుడు ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేసిందని అయితే ప్రజలలో అవగాహన పెరిగి నియంత్రణలోకి వచ్చినప్పటికీ ఇప్పటికీ ఔషధాలు లేని వ్యాధిగానే కొనసాగుతోందన్నారు.అవగాహన పెంచుకోవడంతో ఎయిడ్స్ వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. ఎన్ఎంలు, ఆశాలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు: ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యతని, సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పుత్తూరు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి పిలుపునిచ్చారు. ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా చేపట్టిన అవగాహన ర్యాలీని జడ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వైద్యాధికారి కృష్ణకాంత్, ఐసీటీసీ కౌన్సిలర్ చెంచమ్మ, స్టెప్ నో నర్సింగ్ విద్యార్థులు, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

**జూనియర్ కళాశాలలో..**

స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకురాలు అమ్ముదేవి మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తల ద్వారా ఎయిడ్స్‌ను నియంత్రించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ జయప్రసాద్, అధ్యాపకులు అమ్ముదేవి, రమాదేవి, ఏకాంబరాచ్చారి, అపరంజి, నిరంజన్, రాజరత్నం, రాజేంద్రప్రసాద్, తంబయ్య, రవి, అలివేలమ్మ, మధు, రాజి, సావిత్రి, లావణ్య పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో:**

ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదని, నివారణే మార్గమని ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి అన్నారు. కళాశాలలో ఎయిడ్స్ నివారణ దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్‌సీసీ అధికారి శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ అధికారి కె.శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నా రు.

**ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన**

పాలసముద్రం : ఎయిడ్స్ బాధితులకు మానసిక ధైర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మోహన్ క్రిష్ణ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో డాక్టర్ మోహన్‌క్రిష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణపై అవగాహన పెంచుకుని సమాజంలో చైతన్యం కలిగించాలన్నారు. మండల కేంద్రం వరకు ఆరోగ్య సిబ్బంది ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ఓ జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ సుశీల, మురళి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎయిడ్స్ నివారణపై యువత మేము సైతం**

కార్వేటినగరం: ఎయిడ్స్ నివారణలో యువతరం మేము సైతం అంటూ ముందుకు రావడం అభినందనీయమని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం యూత్‌రెడ్ క్రాస్ సొసైటీ రెడ్ రిబ్బన్ సంయుక్తంగా ఎయిడ్స్ దినోత్సవాన్ని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధనంజయరెడ్డి, ఎస్ఐ దస్తగిరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

**అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ**

వెదురుకుప్పం: ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ఉంటేనే నివారణ సాధ్యమవుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణ శారద అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని చవటగుంట డాక్టర్ వైఎస్సార్ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేసి మానవహారం నిర్వహించారు. ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ వెంకటేషు, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ మంగళగౌరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

**ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం**

పెనుమూరు(కార్వేటినగరం) : ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యంరాజు పిలుపునిచ్చారు. పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా సదస్సు ర్యాలీ నిర్వహించారు.

నింద్ర: ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని మండల వైద్యాధికారి సుమలత అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది గోపి, శ్రీదేవి, సురేష్, మల్లికాంబ, ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.









నింద్ర: వైద్య సిబ్బంది ర్యాలీ, పెనుమూరు: ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, కార్వేటినగరం: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపల్, ఎస్సార్‌పురం: ఆరోగ్య సిబ్బంది ర్యాలీ